# అదిగదిగో ఆకాశానా

అదిగదిగో ఆకాశానా ఎగురుతోంది రాజసానా

జాతి గౌరవాన్ని చాటు మువ్వన్నెల జెండా

భరతమాత కీర్తి చాట ముజ్జగాల నిండా //2//

అదిగదిగో ఆకాశానా ఎగురుతోంది రాజసానా



జై జవాను జైకిసాను చేయి చేయి కలిపి

సైమను గోబ్యాకంటూ తెల్లదొరను నిలిపి //2//

దండి యాత్ర చేసి శాంతి దండయాత్ర చేసి //2//

అండగ నిలిచి గెలిచిన త్రివర్ణాల ఆ పతాక //అదిగ//

ప్రతి పౌరుడు వీరుడుగా అడుగు ముందుకేసి

జాతిపితా గాంధీజీ శాంతి బాట నడిచి //2//

గుండుకు గుండెను యిచ్చి నిండుప్రాణములు యిచ్చి//2//

సత్యమేవ జయతే యని చెప్పిన మువ్వన్నె జెండా //అదిగ//